మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కేసముద్రం , అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు రైతులకు తెలంగాణవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే రూ. 400 కే గ్యాస్ అందిస్తారని తెలిపారు. ఎకరానికి రూ .16 వేల రైతు బంధు, ప్రతి కుటుంబానికి రైతుబీమా, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 15 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. వృద్ధులకు 5000, దివ్యాంగులకు రూ. 6000 పెన్షన్ అందిస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 24 గంటల విద్యుత్తు, దళిత బంధు, బీసీ బంధు, కల్యాణ లక్ష్మి వడ్డీ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, సర్పంచ్‌ల జిల్లా ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణ రావు, మండల ప్రధాన కార్యదర్శి కమ్ముటం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు యాకూబ్‌రెడ్డి, ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షుడు వెంకన్న, టౌన్ పార్టీ అధ్యక్షుడు వీరూనాయక్, ఎంపీటీసీ రవి, మహేందర్ పాల్గొన్నారు.

ఎర్రబెల్లి ట్రస్టు సహకారంతో గ్రామాల్లో కోతుల పట్టివేత

పెద్దవంగర, అక్టోబర్ 28 : మండలంలోని అన్ని గ్రామాల్లోన్ని రైతాంగాన్ని, ప్రజలను కోతుల బెడదతో అన్ని ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ఎర్రబెల్లి చారిట బుల్ ట్రస్టు సహకారంతో కోతులను పట్టించడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి ఎర్రబెల్లి గోపాల్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో పట్టిన కోతులను పరిశీలించి, మాట్లాడారు. ట్రస్టు సహకారంతో పట్టిన కోతులకు ఆహార కొరత లేకుండా, పట్టిన ప్రతి కోతిని భద్రాచలం, ఏటూనాగారం అడవుల్లో అటవీశాఖ అధికారుల అనుమతులు తీసుకొని సురక్షితంగా తరలించాలని సూచించారు. గ్రామాల్లో కోతుల బెడద లేకుండా చేస్తుండడంతో ప్రజలు, రైతులు ట్రస్టుకు ప్రత్యేక ధన్యవాదులు, కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ రవీందర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, సుధాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఎంఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా భాస్కర్

తొర్రూరు, అక్టోబర్ 28 : మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన న్యాయవాది జెల్ల భాస్కర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు విరేశ్, జాతీయ అధ్యక్షుడు వీవీ రత్నం తెలిపారు. ఎనమిదేళ్ల నుంచి వివిధ కోర్టుల్లో పని చేస్తూ పేద ప్రజల పక్షాన కేసులు వాదించారన్నారు. డిగ్రీ నిజం కళాశాల నుంచి పట్టా పొంది ఉస్మానియా యూనివర్సిటీలో లా పట్టా పొందాడని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి, నిజాం కళాశాలలో ఉద్యమ నాయకుడిగా మంద కృష్ణ మాదిగ అడుగు జాడల్లో నడుస్తూ అణగారిన ప్రజల పక్షాన నిలుస్తున్నారన్నారు. ఐదేళ్ల నుంచి తొర్రూరు కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నాకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశమిచ్చిన రాష్ట్ర విరేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

దంతాలపల్లి, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేల ప్రజలు సహకరించాలని తొర్రూర్ సీఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పారా మిలిటరీ దళాలతో కలిసి కవాత్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎస్సై రమేశ్‌బాబు, ఏఎస్సై తారాసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సింహులపేట : పడమటిగూడెం బస్తారంతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరిపెడ : రామలయంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రులకు పూజలు చేస్తున్న మాచర్ల భద్రయ్య

చిన్నగూడూరు : చేపూరితండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సంక్షేమం

- మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న
- రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా నాయకుల ప్రచారం..

డోర్నకల్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

డోర్నకల్, అక్టోబర్ 28 : బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మందుల కులస్తులు ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ మద్దతుగా ఏకగ్రీవం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో మందుల కులస్తుల కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌కు రూ.15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కానుక ఇవ్వాలన్నారు. మందుల కులస్తులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల అదరణ ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ బోరగళ్ల శరత్ బాబు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్త రాంబాబు, గుండాల భాస్కర్, మందుల కులస్తుల పెండ్ర వెంకట్, భిక్షం, సుమాన్, ఆనంద్, రాజా బాబు, శోభన్, రాధ, పెద్దబాబు, మైనార్టీ నాయకులు గౌస్ పాషా పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు..

నర్సింహులపేట: సీఎం కేసీఆర్ సారథ్యంలో డోర్నకల్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను మోజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవస్థాన చైర్మన్ రమేశ ఆధ్వర్యంలో పూజలు చేశారు. పడమటి గూడెం శివారు బస్తారతండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దుర్బుద్ధి బయట పడిందన్నారు. నియోజవర్గ ప్రజలందరికీ ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్ట, సుఖాలు, బాధలు ఇబ్బందుల్లో అండగా ఉంటూ ఎవరికి కష్టమొచ్చినా అందుబాటుల్లో ఉండే ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌ను అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాతురి మధురెడ్డి, వెంకన్న, రమేశ్‌రెడ్డి, కర్ల నాగన్న, జగదీశ్వర్, శ్రీశైలం, వీరూనాయక్, పాషా, రమేశ్ ఉన్నారు.

పల్లె ప్రజల గుండెల్లో బీఆర్ఎస్..

మరిపెడ: సుభిక్షమైన పాలన అందజేస్తూ పల్లె ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం పొందిందని మాజీ ఓడీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని వివిధ వార్డుల్లో డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేయనున్న ప్రజారంజక ఎన్నికల మ్యానిఫెస్టో కర పత్రాలను ఇంటింటా పంపిణీ చేసి, ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 400 వంట గ్యాస్.. ఇంటింటా సన్నబియ్యం, రూ. 5016 ఆసరా, రూ. 16 వేల రైతుబంధు తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో మారుమూల గిరిజన తండాలోనే ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానికేతరులకు స్థానం లేదన్నారు. బీఆర్ఎస్ లీడర్లు ప్రజలతో మమేకమైన గళ్లీల్లో పని చేస్తుండగా, విపక్ష కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ గులాంల పాదాల వద్ద ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలోని ప్రతి తండాకు తారురోడ్డు, మౌలిక సదుపాయల కల్పన లక్ష్యంగా పని చేసిన రెడ్యానాయక్‌కు భారీ మెజార్టీతో గెలింపించుకోవాల్సినవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పల నాగేశ్వరరావు, మాచర్ల ప్రవంతి, రేఖ వెంకటేశ్వర్లు, వెంకన్న, సయ్యద్ లతీఫ్, కిషన్‌నాయక్, చినబిక్షం, మక్సుద్, ఖైరుణ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిచి ప్రమాణ స్వీకారం చేసే వరకు మద్యం, మాంసం తినని బీఆర్ఎస్‌కు చెందిన బీసీ నేత మాచర్ల భద్రయ్య శనివారం రామాలయంలో ప్రతిజ్ఞచేశారు. సీఎం కేసీఆర్ అమలు చేయనున్న ఎన్నికల మ్యానిఫెస్టో పత్రులను శ్రీ సీతారామంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ప్రమాణం చేశారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: మండల కేంద్రం శివారు చేపూరితండాలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. కేసీఆర్‌తోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరోసారి కేసీఆర్‌ను గెలిపిస్తే తెలంగాణ మరెంతో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారాసింగ్, సర్పంచ్ మల్లయ్య, నాయకులు చెన్నయ్య, శ్రీరాములు, ఉపేందర్, జనార్దన్, కే శ్రీను, వీరన్న, రామచంద్రు, సుమన్, నరేందర్, వీరనారాయణ, ఎం శ్రీను, రవి ఉన్నారు.

నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రచారం.. నేటి నుంచి షురూ..

ఆరు రోజుల్లో విడుతల వారీగా 36 గ్రామాల్లో ప్రచారం..

నెల్లికుదురు, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రచారం.. మండలంలోని వావిలాల గ్రామంలో నేటి నుంచి షురూ కానున్నట్లు జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోరాటగడ్డ మానుకోటలో మళ్లోసారి గులాబీ జెండాను ఎగరవేసి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ నియోజకవర్గ ప్రచారాన్ని నేటి నుంచి వావిలాల గ్రామంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 6 రోజుల్లో రోజుకు 6 గ్రామాల చొప్పున 36 గ్రామాల్లో ఈ నెల 29, నవంబర్ 3,8,14,19,24 తేదీల్లో ఇంటింటి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఇంటింటి ప్రచారానికి ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని శంకరన్న చేసి, అభివృద్ధిని ప్రతీగడపకు చేరేలా చేయడానికి ప్రతి ఒక్కరూ బార్డర్‌లో సైనికుల్లా పని చేయాలని కోరారు.

సభను సక్సెస్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు..

జిల్లా కేంద్రం మహబూబాబాద్ నియోజకవర్గ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభకు నెల్లికుదురు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లడానికి సహకరించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులకు, వారి సమన్వయపర్చిన మండల నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వీ శ్రీనివాస్, నెల్లికుదురు సర్పంచ్ యాదగిరిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవేందర్‌రావు, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు అనిల్, బిక్కునాయక్, సందీప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి